# బోన్‌సాయ్
## -ఉపద్రష్ట శాయి



వృక్షజాతికి చెందిన మామిడి, వేప, మద్ది, బత్తాయి, వెలగ వంటి ఎన్నో చెట్లను కృత్రిమంగా వాటి పెరుగుదలను తగ్గించి, రెండు మూడు అడుగుల ఎత్తు మాత్రం పెరిగే విధంగా పెంచడాన్ని "బాన్సాయ్" అంటారు.

"ఉష్....ఎవరైనా చూస్తే బాగుండదు...." గోముగా, మెల్లగా శంఖంలాంటి తన మెడను శంకరం చెవివైపుతిప్పి విరబూసిన గులాబీల వంటి పెదాలతో మెత్తగా చెప్పింది, శ్యామల.

''దీపాలు తీసేశారుగా'' అన్నాడు శంకరం.

''దీపాలు తీసింది తెరమీది బొమ్మలు క్లియర్‌గా కనబడటానికిగానీ మీ చిలిపిపనుల కోసం కాదు....అయినా దీపం తీస్తే చాలు....'' అంది గుసగుసగా.

''అసలింతకీ మనం వచ్చింది సినిమా చూడడానికేనా....'' అడిగాడు శంకరం.

''సినిమా చూస్తూ రిలేక్స్ అవడానికి....'' అంది శ్యామల.

''మరి అవనిస్తేనా....'' కొంచెం విసుగ్గా అన్నాడు శంకరం.

''రిలేక్స్ అవడానికి అంత తొందరెందుకూ... కాస్త సినిమా చూశాక బోరనిపించినప్పుడు....'' అంటోంది శ్యామల.

''ప్చ్....నీతో రావడం నా పొరబాటు ఈ మాత్రం దానికి ఇంత దూరం రావడం ఎందుకూ'' అన్నాడు శంకరం.

''ఏం.... రిలేక్సింగ్ ఇంట్లోనే చేసుకుంటారా....'' రెట్టించింది శ్యామల.


ఎంత మెల్లగా వాళ్ళు మాట్లాడుతున్నా స్పష్టంగా వినిపిస్తోంది ముకుందానికి. కానీ చీకట్లో ఆకారాలు స్పష్టంగా కనిపించడంలేదు.

''ఈ రోజుల్లో పెళ్లైన యువజంటలు ప్రేమికులకన్నా ఫ్రీగా వుంటున్నారు. పబ్లిక్ ప్లేసెస్‌లో....'' అనుకున్నాడు.

మరి కాస్సేపటికి శ్యామలా శంకరంలు చల్లారిపోయారు. మాటల స్థానాన్నే మౌనం ఆవహించింది.

ఇంటర్వెల్‌లో శ్యామలను శంకరంనూ చూసిన ముకుందం నివ్వెరపోయాడు.'తన ఫ్రెండ్ శంకరం పెళ్ళిచేసుకున్న విషయం తనకు తెలియకపోవడం ఆశ్చర్యమనిపించింది' పెళ్ళికి

## ముత్యమంత పసుపు ముత్యమంత పసుపు ముత్యమంత ప





ఎంత త్రెంచుకొన్నా తెగనిబంధాలు ఈ బంధాలు త్రెంచుకోవడానికి యత్నించినప్పుడల్లా నా హృదయం బాధపడుతుంది.

రవీంద్రనాథ్‌టాగూర్-గీతాంజలి

-యస్. రమేష్, నాగార్జునసాగర్‌డ్యామ్

నువ్వేం గుర్తుంచుకుంటావో, నువ్వేం మర్చిపోతావో అన్న విషయాలనిబట్టి నీ స్వభావాన్ని, నీ వ్యక్తిత్వాన్ని, నీ గుణాలని అంచనా వేయొచ్చు.

మల్లాది-ధర్మయుద్ధం

-టి. చంద్రశేఖర్, మహబూబ్‌నగర్





వినగలిగితే మనసు పుటలమధ్య నిశ్శబ్ద పంక్తులు వినిపించే రాగంకన్నా మరొకటి ఏది ఉంటుంది.

యండమూరి - ఆనందోబ్రహ్మ

-కాకర ఆనంద్‌కుమార్, భద్రాచలం

''మానవుడు వివిత్రవ్యక్తి సాధువైన జంతువుల్నే చంపితింటాడు. వన్యమృగాలమాంసం రుచిలేదనికాదు. దాని రుచి తెలుసుకొనే ప్రయత్నంలో తన మాంసంరుచినే అవితెలుసుకుంటవేమోనని భయం''

గుడివాడ నవలిక-ధనికొండ హనుమంతరావు

-కె. ఉమామహేశ్వరరావు, తెనాలి

శుభలేఖ పంపించాడా? లేదా కూడా తనకు గుర్తులేదు.

కోన్ ఐస్‌క్రీమ్ చప్పరిస్తున్న శంకరాన్నీ శ్యామలనీ పలకరించాలనిపించింది. రెండడుగులు ముందుకేసి మళ్ళీ రెండడుగులు వెనక్కు వేశాడు ముకుంద్. ఈ సమయంలో వాళ్ళను డిస్టర్బ్ చెయ్యడం మంచిదికాదనీ....సంస్కారం అనిపించుకోదనీ అనిపించి వూరుకున్నాడు.

ఆయిదు సంవత్సరాల తర్వాత అమెరికా నుంచి మద్రాసు వచ్చిన ముకుందంకి శంకరంలో వచ్చిన మార్పు కొత్తగా కనిపించింది. నిజానికి తను రేపు శంకరం ఇంటికి వెళ్లాలనుకున్నాడు. పెళ్లైన సంగతి తనకు తెలీదు. ఎలాగు ఈవేళ జంటను చూశాడు కనుక రేపు కలుసుకోవచ్చు అనుకున్నాడు.

• • •

అధునాతనమైన బంగళా. ఎటు చూసినా చెట్లు. రకరకాల చెట్లు.... పూలమొక్కలు.... పూయని మొక్కలు....పళ్ళచెట్లు పండనిచెట్లు... తోటలో వుంది ఆ భవనం....అయినా మహానగరంలో వుందాభవనం.

భవనంలో డ్రాయింగ్ రూంలో ఎటుచూసినా బాన్సాయ్ వృక్షాలు. రెండడుగులూ, మూడడుగులు ఎత్తులో వున్న మర్రి, మామిడి, వేప, వెంగ ఇలా ఎన్నో రకాల వృక్షాలు కుండీలలో వున్నాయి. వాటిలో చిన్నచిన్న కాయలు కూడా కనిపిస్తున్నాయి.

"చాలా బావున్నాయి...పొట్టిచెట్లు" అన్నాడు ముకుందం.

"నాకు చాలా ఇష్టమైనవి. ఒక్కొక్కటి వెయ్యి రెండువేలు ఇచ్చి కొన్నాను.... ఇందులో నావెల్టీ వుంది....ఏమంటావ్ అడిగాడు శంకరం.

"అవును...." అన్నాడు ముకుందం.

ఆమెను చూడగానే ముకుందానికి ఆశ్చర్యం వేసింది. ఆమె ఎత్తు మూడు అడుగులకన్నా తక్కువ.

"ఇంతకీ మీఆవిడెక్కడరా.... పరిచయం చెయ్యి....ఇటీజ్ ఆల్‌రెడీ లేట్...." అన్నాడు ముకుందం.

"ఐ యామ్ సారీ....ఇప్పుడు కూల్ డ్రింక్స్ తెచ్చిందే....ఆవిడే నా భార్య..." అన్నాడు శంకరం కొంచెం ఫీలవుతూ....

"ఆవిడా....మరి నన్నెందుకు పరిచయం చేయలేదూ...." అడిగాడు ముకుందం.

"ఆ....ఏముందిలేరా.... పరిచయంచేస్తాలే.." అంటూ గాయత్రీ అని పిలిచాడు.

"నా చిరకాల మిత్రుడు.... అమెరికా నుంచి ఇటీవలే వచ్చాడు....మంచి జర్నలిస్టు" అని పరిచయ చేశాడు.

కానీ ముకుందం మనసు మాత్రం నిన్న సినిమాహాల్లో శంకరం ప్రక్కనేవున్న స్త్రీ మీద వుంది. గాయత్రి వెళ్ళగానే తన సందేహాన్ని స్నేహం వల్ల స్వతంత్రించి అడిగేశాడు.

క్షణం తటపటాయించి చెప్పాడు శంకరం.

"చిన్నప్పుడు నాకు చదువుకోడానికి మామయ్య ఖర్చుపెట్టినడబ్బుకు ప్రత్యుపకారంగా మా అమ్మ కోరిక ప్రకారం ఈ మరుగుజ్జు పిల్లను పెళ్ళి చేసుకున్నాను. కానీ ఆవిడతో బయటకు వెళ్లాలన్న దాంపత్య జీవితం అనుభవించాలన్న మనసు ఒప్పుకోవడంలేదు." అన్నాడు.

ఫోను చేస్తే నువ్వు రాత్రికిగానీ రావన్నారు. సినిమాకు వెళ్దామని సినిమాకు వెళ్లాను. అక్కడ నిన్ను చూశాను మరో స్త్రీతో. బహుశా నీ పెళ్ళామేమో అనుకుని వూరుకున్నాను. కానీ ఇప్పుడు నీ భార్యను చూశాక తెలిసింది ఆ స్త్రీ నీ...." అన్నాడు ముకుందం.

"........" శంకరం.

"సో.... నీ భార్యను సుఖపెట్టలేకపోతున్నావు..." అడిగాడు ముకుందం.

"ఐ కాన్ట్...." అన్నాడు శంకరం.

"నీ డ్రాయింగు రూంలో ఈ మరుగుజ్జు వృక్షాలను వేలకువేలుపోసి అందం పేరిట కొని పెట్టావు. వాటి అందాన్ని ఆరాధిస్తున్నావు. ప్రకృతిరీత్యా మహావృక్షాలలా పెరగాల్సిన వాటిని, వేళ్ళు కోసి, వాటి సహజత్వాన్ని చంపి పెంచుతున్న చెట్లను ఆరాధించే నువ్వు ఏ పాపమూ చెయ్యకుండా తనకు సంప్రాప్తించిన మరుగుజ్జుతనానికి భర్తగా నిన్ను గౌరవిస్తూ నీ సేవచేస్తూ నీ పట్ల తన అభిమానాన్ని వ్యక్తపరిచే ఒక మనసుగల మనిషిని ప్రేమించలేకపోవడం మానవత్వం అనిపించుకోదు. జీవితాంతం నీ నీడలో పెరగాల్సిన నీ భార్యలోని అందమైన మనసును చూడగలిగిననాడు నువ్వు వివేకవంతుడివి.... మనుషుల కాలక్షేపానికి కోసం కొత్తదనం పేరిట పెరుగుతున్న మొక్కలను హింసించి అందం అనుకోవడం ఫూలిష్‌నెస్" అన్నాడు ముకుందం.

మరి కాస్సేపటికి సెలవు తీసుకుని వెళ్ళిపోయాడు ముకుందం

• • •

వారం రోజుల తర్వాత భార్యతో సినిమాకు వెళ్ళిన ముకుందానికి మరుగుజ్జు భార్యతో సినిమాకువచ్చిన శంకరం కనిపించినప్పుడు ఫలితం దక్కిందనిపించింది.


"అందుకే అన్నారు మంచి మనుషుల పొందును ఫ్రెండ్, ఫిలాసఫర్ అండ్ గైడ్" అని. •


## పసుపు ముత్యమంత పసుపు ముత్యమంత పసుపు ముత్యమంత పసుపు ముత్య

...క్తిగత బలహీనతలకు, అద్దంపడుతుంది జీవితం. వ్యక్తిగత ఔన్నత్యాలకు మెరుగు పెంది సాంఘిక జీవితం.

పవినమూర్తి వ్యాపార బంధాలు—

-గోపీకృష్ణ, విజయనగరం





"పిచ్చెక్కని ఈ గట్టి బుర్రలనిమాత్రం పిచ్చితో చచ్చిపోయిన మా అమ్మ ప్రసాదించింది"

-గొల్లపూడి మారుతీరావు, ("చేదునిజం") నాటకంలోనిది.


-బి. సంపత్‌రావు, హైదరాబాద్

దేవుడిదృష్టిలో మనుషులంతా సమానులని తేచాలదు. మానవుడు తోటి మానవుడి దృష్టిలో సమానుడు కావాలి.

శ్రీశ్రీ-చైనామానం,

యల్ రవిచంద్ర, సిద్ధిపేట





"నిరుద్యోగ రక్కసి కబంధహస్తాలలో చిక్కుకుపోయిన నిర్భాగ్యులూ-వాస్తవంకంటే ఊహ చాలా భయంకరంగా ఉంటుంది. కాని కార్యదీక్షతో కర్మను కాలదన్ని, వర్తమానాన్ని హెచ్చరిస్తూ, బంగారు భవిష్యత్తులు నిర్మించుకొండి!"

బొద్దం వెంకట్‌రెడ్డి (కృషితో నాస్తిదుర్భిక్షం కథనుంచి)

- కందుకూరి ప్రభాకర్‌రెడ్డి